
https://vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది..
పేజీలు : 5
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
బుధవారం / అక్టోబర్ 19 / 2022
https://vijayamdaily.com



## నేలకొండపల్లి మండలంలో మహిళపై బీఆర్ఎస్ నేత దాడి

- జుట్టుపట్టుకుని నేలకొసికొట్టిన సొసైటీ చైర్మన్
- పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన మహిళ.. దర్యాప్తు చేస్తున్న పోలీసులు

(నేలకొండపల్లి-విజయంన్యూస్): బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఓ నేత.. ఆయన ఒక ప్రజాప్రతినిధి.. అలాంటి నేత దుశ్శాసన పర్వం బయటపడింది.. ఓ మహిళపై ఆ నేత జట్టు పట్టుకుని నేలకొట్టి దాడి చేసిన సంఘటన



మంగళవారం చోటు చేసుకుంది... దీంతో ఆ మహిళ అక్కడే సృహతప్పిపడిపోయింది.. ఇది చూసిన కుటుంబ సభ్యులు బయటకు వెళ్లినప్పటికి బడా నాయకుడు కావడంతో కుటుంబ సభ్యులు వెనకడుగు వేశారు.. పోలీసులను సంప్రదించారు.. ఆ తరువాత ఏం జరిగిందంటే..?

నేలకొండపల్లి మండలంలోని కోనాయిగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నేత, సొసైటీ చైర్మన్ గా పనిచేస్తున్న సైదిరెడ్డి ఓ భూవివాదం విషయంలో మంగళవారం సాయంత్రం గొడవ జరిగింది. ఈ క్రమంలో సైదిరెడ్డికి, కొమ్మినేని పుష్పావతికి మధ్య పరస్పర వాగ్వాదం జరిగింది. కాగా అక్కడే ఉన్న సైదిరెడ్డి ఓ వ్యక్తిని కొడుతుండగా పుష్పావతి అడ్డుపోయి అపే ప్రయత్నం చేసింది.

- మిగతా 3లో

# దళితబంధు రాజకీయ ఎత్తుగడేనా..?



- రేగా రాజకీయ వ్యూహంలో భాగమా?
- దళిత విలేకరులకు న్యాయం జరిగేనా..?
- నియోజకవర్గంలో దళితబంధుపై విస్తృత చర్చ
- దళితబంధు ప్రకటనతో కొత్తగా పుట్టుకొస్తున్న విలేకరులు...




మణుగూరు అక్టోబర్ 18 (విజయం న్యూస్): తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా దళిత విలేకరులకు దళిత బంధు పథకాన్ని అమలు చేస్తానని తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు చేసిన ప్రకటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ విషయం ఆయా నియోజకవర్గాల్లో ఉండే ఎమ్మెల్యేలకు తలనొప్పిగా మారిందని చెప్పవచ్చు, చాలా చోట్ల రేగా కాంతారావు చేసిన ప్రకటనను దృష్టిలో పెట్టుకొని ప్రతి నియోజకవర్గంలో దళిత విలేకరులు మాకు కూడా దళిత బంధు అమలు చేయాలని క్యాంపు కార్యాలయాల చుట్టూ ప్రదక్షణలు చేశారు. కొందరు శాసనసభ్యులు హామీ ఇవ్వగా మరికొందరు తిరస్కరించినట్లు సమాచారం. అయితే రేగా చేసిన ప్రకటన ఎంతవరకు నెరవేరుతుందొనని పలువురు చర్చించుకుంటున్నారు.

**దళిత బంధు రాజకీయ ఎత్తుగడేనా..?**

పినపాక నియోజకవర్గంలో గత సార్వత్రిక ఎన్నికల్లో రేగా కాంతారావు కాంగ్రెస్ పార్టీపై అత్యధిక మెజార్టీతో గెలుపొంది అనంతరం

- మిగతా 2లో

# కూసుమంచి పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన పోలీస్ కమిషనర్



కూసుమంచి, అక్టోబర్ 18(విజయంన్యూస్): కూసుమంచి పోలీస్ స్టేషన్ ను పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ అకస్మికంగా సందర్శించారు. పోలీస్ స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, స్టేషన్ రికార్డులను తనిఖీ చేశారు. కేసుల వివరాలు, శాంతి భద్రతల ఆంశలపై పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు మరిన్ని భద్రత పరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రమాదాలు జరిగే ప్రదేశాలను సంబం ధిత శాఖలతో సంప్రదించి దిద్దుబాటు చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రధానంగా విధినిర్వహణలో రాణించడంతో పాటు ప్రజలకు మరింత మెరుగైన సేవలందించించేందుకు అమలవుతున్న ఫంక్షనల్ వర్టికల్స్ విధా నంపై, 5s ఇంప్లిమెంట్‌పై సిబ్బంది మరింత దృష్టి సారించాలని సిబ్బందికి సూచించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. సమస్యల పరి ష్కారం కోసం ఫిర్యాదు చేసేందుకు వచ్చే బాధితుల ఫిర్యాదుల పరిష్కారానికి అవసరమైన చట్టపరమైన చర్యలు త్వరితగతిన చేపట్టాలని సూచించారు.





## క్యాబాత్ హైయ్.. నెవర్ బీఫోర్.. ఎవర్ ఆఫ్టర్




వారేవ్వా ఏం చెప్పింద్రూ మేడమ్.. క్యాబాత్ హైయ్..
ఆగాండాగండి.. ఒక్కసారి మేడమ్ పెట్టిన పోస్ట్ చదవండి.. మళ్లోక్కసారి..?
ఎక్కడో..ఏదో..కొడుతుందనిపిస్తుందే..?



## బడి పిల్లలకు టై,బెల్టులను వితరణ చేసిన కల్లూరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు చలువాది నగేష్

**వైరా అక్టోబర్18(విజయం న్యూస్):** వైరా మండలంలోని తాటిపూడి ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు 5వేలు రూపాయ లు విలువగల టై,బెల్టులను కల్లూరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు చలువాది నగేష్ కుమార్ వితరణ చేశారు.ఈ సందర్భంగా కాంప్లెక్స్ హెడ్మాస్టర్ సిహెచ్.రంగారెడ్డి మాట్లాడుతు.. చలువాదినగేష్ కుమార్ సేవలను కొనియాడా రు,పాఠశాల విద్యార్థులకు సహాయం చేసినం దుకు గ్రామస్థులు అభినందించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం రంగారెడ్డి, ప్రధానో పాధ్యాయులు పి.రామచంద్రయ్య,పెనుగొండ ఉపేంద్రరావు, విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

## కందుల కృష్ణార్జున్ కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

**అశ్వాపురం, అక్టోబర్ 18,(విజయం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బిఆర్ఎస్ పార్టీ అశ్వాపురం మండలం మాజీ అధ్యక్షుడు కందుల కృష్ణార్జునరావు తండ్రి కందుల సత్యనారాయణ అనారోగ్యంతో బాధపడుతూ నాలుగు రోజుల క్రితం మృతి చెందాడు. మంగళవారం బిఆర్ఎస్ నాయకులు అశ్వాపురంలోని వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడు సత్యనారాయణ



చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కోడి అమరేందర్ యాదవ్, జడ్పీటీసీ సూదిరెడ్డి సులక్షణ, వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం , సీనియర్ నాయకులు సూదిరెడ్డి గోపిరెడ్డి, మండల యూత్ అధ్యక్షులు గద్దల రామకృష్ణ, ముస్లిం మైనారిటీ అధ్యక్షులు షేక్ నయీమ్ యువజన నాయకులు దాసరి వెంకట్, మడిపల్లి రమేష్ ,జూపెల్లి కిరణ్, కాషమళ్ళ రాధకృష్ణ , కడారి శ్రీను, కరకపల్లి డేవిడ్, ఇసంపల్లి కృష్ణ, వెంకటేశ్వర్లు , కాలవ సంసోన్, మల్లె సంపత్, తేజవత్ సోమ్లా నాయక్ ,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## సుబ్లేడు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రెండు జతల యూనిఫాం పంపిణీ

**తిరుమలాయపాలెం, అక్టోబర్ 18 (విజయం న్యూస్):** తిరుమలాయపాలెం మండలం మంగళవారం సుబ్లేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు రెండు జతుల యూనిఫారం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు పాఠశాలలో ఆరు నుండి పది తరగతుల వరకు విద్యార్థులు చదువుతుండగా వారికి



స్కూల్ యూనిఫామ్ లేక బాధ పడుతున్నారని పలుమార్లు విద్యార్థుల తల్లిదండ్రులు అడుగ ప్రభుత్వ విద్యాశాఖ అధికారులు స్పందించి విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఒక్కొక్కరికి రెండు జతల చొప్పున యూనిఫారం అంది ంచారు. ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయులు చామకూరి పార్థసారథి, విద్యా కమిటీ చైర్మన్ కామల్ల వీరయ్య, మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు శుభ్రంగా ప్రతిరోజు యూనిఫారం ధరించి పాఠశాలకు రావాలని క్రమ శిక్షణగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు విద్యార్థులు ఇంటికి చేరుకున్న తర్వాత హోంవర్క్, చదివించడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థుల తల్లి తండ్రులను కోరారు విద్యార్థిని విద్యార్థులకు రెండు జతల చొప్పున యూనిఫారం ఇచ్చినందుకు విద్యార్థులు తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శైలజ, లక్‌పతి, వెంకటేశ్వర రెడ్డి, మల్లి కార్జున్, భ్రమరాంబ, పి ఈ టి శివ పాల్గొన్నారు.

# వీధి వ్యాపారులకు గొడుగులు వితరణ

**తల్లాడ అక్టోబర్ 18 విజయం న్యూస్:** తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు దగ్గుల రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నూతనకల్ మెయిన్ రోడ్డు నందు గల సులగం నరసింహారావు టీ కొట్టు,షేక్ సైదులు తోపుడు బండి పై పండ్ల వ్యాపారం చేసుకునే ఇద్దరు వ్యక్తులకు గొడుగులు వితరణ చేశారు. అధ్యక్షులు మాట్లాడుతూ తల్లాడ లయన్స్ క్లబ్ తరఫున తోపుడుబండ్లపై వ్యాపారం చేసుకునే ఇద్దరికీ గొడుగులు డిస్టిక్ కమ్యూనిటీ సర్వీసెస్ నంబూరు మధు స్పాన్సర్ చేశారు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ మిట్టపల్లి సెంటర్ నందు మాకు లయన్స్ క్లబ్ తరఫున ఐదుగురు కొత్త నెంబర్లు సభ్యత్వం తీసుకున్నారు వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ వారు మా సెంటర్లో గొడుగులు ఇవ్వాలని కోరడం జరిగింది అందుమూలంగా గొడుగులు నిరుపేదలు తోపుడు బండ్ల వారికి ఇవ్వడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో డిసీలు మిట్టపల్లి నరసింహారావు, పులబాల వెంకటేశ్వర్లు, సెక్రెటరీ వేమిరెడ్డి వెంకటనారాయణ రెడ్డి, లయన్ మిత్రులు బెల్లంకొండ ఆంజనేయులు,



చిట్టా నాగేశ్వరరావు, ఎస్.కె మైబు,మోటమర్రి రమేష్, గూడూరు సతీష్ రెడ్డి, ఎలినేని రాంబాబు, చిత్తులూరి నరసింహారావు మొదలగు వారు పాల్గొన్నారు.

### ఖమ్మం జిల్లా నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ

## ప్రమాద బీమా 15 లక్ష రూపాయలు బాధ్యులకు చెల్లింపు

**ఖమ్మం, అక్టోబర్18(విజయంన్యూస్):** వేముల ఏసుదాసు రిటైర్డ్ హౌసింగ్ డిపార్ట్మెంట్ వైరా నివాసి ఖమ్మం జిల్లా చెందిన అతను నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీలో తన వాహనాన్ని టూ వీలర్ ఏపీ20ఏఏ 3961



దీనికి సంబంధించింది ఇన్సూరెన్స్ తీసుకుకోగా, అట్టి యజమాని గతేడాది డిసెంబర్ 1న రోడ్డు ప్రమాదంలో చనిపోయాడు. ఆ చనిపోయిన ఏసుదాసు తన వాహనం నకు ఇన్సూరెన్స్ తో పాటు సీపీఏ (కంపల్సరీ పర్సనల్ యాక్సిడెంట్) అని తనకి కవర్ అయ్యేటట్టు రూ.295 ఇన్స్ రెన్సీ క్లయిమ్ తీసుకున్నాడు. దీంతో ప్రమాదవశాత్తు అతను చనిపోవడం వలన ఇన్సూరెన్స్ సొమ్ము నష్టపరిహారంగా రూ.15 లక్షల అతని నామిని అయిన భార్య సరస్వతికి నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ వారు మంగళవారం ఆ చెక్కును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ ఖమ్మం జిల్లా బ్రాంచి సీనియర్ మేనేజర్ డి రామకృష్ణ అసిస్టెంట్ మేనేజర్ ప్రభాకర్ రావు మరియు సీనియర్ అసిస్టెంట్ జీవి చారి రవీందర్ గార్లు పాల్గొన్నారు ఈ సందర్భంగా సీనియర్ మేనేజర్ రామకృష్ణ గారు మాట్లాడుతూ ఇంటి పెద్ద కు బాధ్యత కలిగిన ఇంటి వ్యక్తికి తన పేరుతో తీసుకున్న వాహనం ఏదైనా ప్రమాదం జరిగితే నష్టప నష్టానికి కుటుంబం చిన్నబిన్నం కాకుండా కుటుంబాన్ని ఆసరాగా ఉపయోగపడేలా ఈ విధమైన వ్యక్తిగత భీమా తీసుకోవడం వల్ల ప్రజానీకానికి మా నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ వారు మనవి చేస్తున్నారు ఇలాంటి ఇన్సూరెన్స్ ని ప్రతి ఒక్కళ్ళు తీసుకొని తమ కుటుంబాన్ని రోడ్డున పడకుండా చూసుకునే బాధ్యత ప్రతి ఒక్కరు చేసుకోవాల్సిందిగా ఈ విధంగా మనవి చేస్తున్నారు.

## రన్నింగ్,అథ్లెటిక్ విభాగాలలో గోల్డ్ మెడల్ సాధించిన అఫ్రీన్

**భద్రాచలం, అక్టోబర్ 18(విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయి అథ్లెటిక్ అసోసియేషన్ వారు పాల్వంచలో నిర్వహించిన జిల్లా స్థాయి రన్నింగ్,అథ్లెటిక్ విభాగాలలో కాంపిటేషన్ నిర్వహించడం జరిగింది.ఈ పోటీలో భద్రాచలం చెందినటువంటి అఫ్రీన్ అండర్ 14 షాట్ పుట్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించడం జరిగింది.అలాగే ఈనెల 22,23 తారీకులలో జరిగేటటువంటి రాష్ట్రస్థాయి కాంపిటీషన్ కు సెలెక్ట్ కావడం జరిగింది. భద్రాచలంలోని జడ్పీజిఎచ్ఎస్ స్కూల్లో 9వ తరగతి చదువుతున్నటువంటి అఫ్రీన్ ను వారి టీచర్స్ అభినందించడం జరిగింది. అలాగే కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి కాంపిటేషన్కు సెలెక్ట్ అయినందుకు హర్షం వ్యక్తం చేశారు.అలాగే మిగతా స్టూడెంట్స్ కూడా గర్ల్స్ అయినప్పటికీ అన్ని రంగాల్లో ముందుకెళ్లాలని వారు ఆకాంక్షించారు.ఈ గోల్డ్ మెడల్ సాధించిన అఫ్రిన్‌కు మెడల్‌ని బహూకరించడం జరిగింది. కార్యక్రమంలో కోచ్ గిరిప్రసాద్ ఆనందం వ్యక్త మ్ చేస్తూ అఫ్రిన్ స్టూడెంట్ లాగా మిగతా



పిల్లలు కూడా అన్ని రంగాల్లో రాణించాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్,కోచ్ గిరి ప్రసాద్, అలాగే స్కూల్ టీచర్స్ పాల్గొనడం జరిగింది.

## "దళితబంధు" రాజకీయ ఎత్తుగడేనా..?

(మొదటి పేజీ తరువాయి)

అభివృద్ధి పేరుతో గులాబీ గూటికి చేరి టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా ప్రభుత్వ విప్ పదవులను అందుకున్నారు. అయినా ఆయన అనుచరులు చేస్తున్న ఇసుక మాఫియా, భూదంద, ప్రైవేటు సెటిల్మెంట్లపై పెద్ద ఎత్తున వార్తలు వచ్చేసరికి ఆయనపై ఒక్కసారిగా అవినీతి ఆరోపణలు ఎక్కువ రావడంతో వాటిపై నియోజకవర్గంలోని విలేకరులు పెద్ద ఎత్తున వార్తలు రాస్తుండడంతో వారిని నిలువరిం చేందుకు "దళిత బంధు" పథకాన్ని విలేకరులకు ప్రకటించడంతో ఆయన వ్యతిరేక వర్గం చర్చించుకుంటున్నారు. అంతేకానీ విలేకర్లకు ఈ పథకం అమలు కాదని గంటాపదంగా పలువురు చర్చించు కుంటున్నారు. రేగా కాంతారావుకు ఓ ప్రధాన విలేకరి అనుచరుడుగా ఉండి ఎత్తుగడలు పన్నారని తెలుస్తుంది.

ఈ మధ్యకాలంలో ఓ దళిత విలేకరి భూదందపై వార్తలు రాస్తే సదరు వ్యక్తిని ఎమ్మెల్యేకు పిఆర్ఓగా పనిచేసే ఒకరు ఇలాంటి వార్తలు పత్రికల్లో రావడంతో ఎమ్మెల్యే ఇబ్బంది పడుతున్నారని ఆయన 45 మందికి దళిత బంధు ఇస్తానని చెప్పి ఇప్పుడు ప్రభుత్వం పై వ్యతిరేక వార్తలు రాస్తున్నారని ఎందుకు ఈ గోలంతా మనకు అనుకూలంగా ఉండే విలేకరులకే ఈ పథకం ఇద్దామని అంటున్నారని ఓ ప్రధాన విలేఖరి చెప్పగానే వార్తలు రాసిన వ్యక్తిని బెదిరించాడట..

దీంతో చాలామంది విలేకరులు స్థానిక ఎమ్మెల్యేపై వార్తలు రాయకుండా ఇలాంటి ఎత్తుగడలు పన్నారని. తేటతెల్లం అవుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

**రేగా ప్రకటనతో కొత్తగా పుట్టుకొస్తున్న విలేకరులు...**

దళిత విలేకరులకు దళిత బంధు పథకాన్ని రాగా కాంతారావు ప్రకటించడంతో విలేకరి వృత్తిని పక్కకు పెట్టినవారు విలేఖరి అయితే దళిత బంధు వస్తుందనే ఆశతో చాలామంది కొత్తవారు ఈ మార్గాన్నే ఎంచుకుంటున్నారు. దీంతో పైరవీల కోసం సీనియర్ పాత్రికేయులను స్థానిక ప్రజాప్రతినిధులను కలిసి ఈ అవకాశాన్ని మాకు కూడా అమలు చేయాలంటూ క్యాంపు కార్యాలయాల చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నారు. చివరకు ఈ దళిత బంధు పథకం ఎంత మంది విలేకరులకు దక్కుతుందోనని వేచి చూడాలి.






# వెరీఫాస్ట్ టెక్నాలజీతో పాస్టపోర్ట్ విచారణ వేగవంతం

## పోలీస్ వ్యవస్థపై మరింత నమ్మకాన్ని పెంపొందిస్తున్న డీజీపీ

**ఖమ్మంప్రతినిధి, అక్టోబర్ 18(విజయంన్యూస్):** వెరీఫాస్ట్ టెక్నాలజీ యాప్ తో పాస్ పోర్ట్ విచారణను వేగవంతం చేస్తూ....పోలీస్ వ్యవస్థపై మరింత నమ్మకాన్ని పెంపొందిస్తున్నారని రాష్ట్ర డీజీపీ యం. మహేందర్ రెడ్డి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అమలవుతున్న వెరీఫాస్ట్ పాస్‌పోర్ట్ వెరిఫికేషన్ & డ్రాగ్నెట్ అప్లికేషన్ వినియోగంపై జిల్లాల పోలీస్ అధికారులు, స్పెషల్ బ్రాంచ్ ఫీల్డ్ స్టాఫ్ తో డీజీపీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ..రోజురోజుకు పెరుగుతున్న టెక్నాలజీని ఉపయోగించుకుని పాస్‌పోర్టు దరఖాస్తుల పరిశీలన కోసం తెలంగాణ రాష్ట్ర పోలీసులు తీసుకువచ్చిన వెరీఫాస్ట్ టెక్నాలజీ యాప్ తో పాస్ పోర్ట్ విచారణను కేవలం మూడు, నాలుగు రోజుల సమయంలోనే పూర్తి చేస్తున్నారని,ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఇది రికార్డు సమయం కావడంతో రాష్ట్ర పోలీసులకు ప్రశంసలు అందుతున్నాయని అన్నారు. ప్రస్తుతం పాస్ పోర్ట్ కోసం ధరఖాస్తు చేసిన వారి ఇంటికి వెళ్ళి, విచారణ చేసి వారు చెప్పిన వివరాలలో వాస్తవాలను నిర్ధారించి పాస్ పోర్ట్ కార్యాలయానికి పోలీసులు నివేదిక అందిస్తున్నారు. ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టమ్ ద్వారా ధరఖాస్తుదారులు విచారణ ప్రక్రియను తెలుసుకునేలా చర్యలు తీసుకున్నారని అన్నారు.

పోలీస్ శాఖకు కీలకమైన సమాచారం వ్యవస్థ స్పెషల్ బ్రాంచ్ విభాగం ఎప్పటికప్పుడు కీలకమైన క్వాలిటీ సమాచారాన్ని డ్రగ్నెట్ అప్లికేషన్స్‌లో అప్లోడ్ చేయాలని తద్వారా నేరాల నియంత్రణ, భవిష్యత్తులో శాంతి భద్రతలు, ఏ ఇతర సమస్యలు తలెత్తకుండా అప్రమత్తంగా వుండేందుకు దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్బీ ఏసీపీ ప్రసన్న కుమార్ పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ పాలనలో కుల వృత్తులకు ప్రాధాన్యం

- బూర్గంపాడు మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత

**బూర్గంపహాడ్, అక్టోబర్ 18(విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మత్యకారులకు 100% రాయితీ పై ఉచిత చేప



పిల్లలను బూర్గంపాడు మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత మంగళవారం నాడు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా బూర్గంపాడు మండలం జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత రాష్ట్రంలో మత్యసంపద పెరిగిందని అందుకు అవసరమైన అన్ని సదుపాయాలను, రాయితీలను మత్యకారులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సీఎం కేసీఆర్ అందిస్తున్నారని తెలిపారు.మత్యకారుల కుటుంబాలు ఆర్థిక అభివృద్ధి చెందాలని సీఎం కేసీఆర్ ఆలోచనతో వారికి అవసరమైన అన్ని సదుపాయేలను సబ్సిడీపై ఇవ్వడం జరుగుతుందని అన్నారు.అన్ని వర్గాల ప్రజలను కులవృత్తుల ద్వారా ప్రోత్సహిస్తున్నారని అభివృద్ధి చేయడమే సీఎం కేసీఆర్ లక్ష్యమని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కెసిఆర్ కులవృత్తుల మీద ఆధారపడి కుమ్మరి చాకలి గీత కార్మికులకు మత్స్యకారులకు రాష్ట్ర ప్రభుత్వం వారి వృత్తులను ఉచితంగా పథకాల అందిస్తున్నారని తెలిపారు. గ్రామ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే సీఎం కేసీఆర్ లక్ష్యం అందుకు అనుగుణంగా కొన్ని కోట్ల రూపాయలను కుల వృత్తుదారులకు కేటాయించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ అధికారులు, గ్రామపంచాయతీ సెక్రటరీలు, పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, రైతులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# విద్యతోపాటు

## స్వయం ఉపాధి అవసరం: ప్రిన్సిపాల్

- బ్యూటీషన్‌పై అవగాహన కార్యక్రమం.
- మాతృశ్రీ ఫౌండేషన్ ఖమ్మం ఆధ్వర్యంలో విద్యార్థులకు కుట్టు మిషన్, బ్యూటీషన్ నందు శిక్షణ.

**మణుగూరు రూరల్ అక్టోబర్ 18 (విజయం న్యూస్):** ప్రభుత్వ డిగ్రీ కళాశాల మణుగూరు నందు జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ బి శ్రీనివాస్ అధ్యక్షత వహించి ప్రసంగిస్తూ విద్యార్థినులు విద్యా అవకాశాలతో పాటు స్వయం పోషణకు అవసరమైన అనేక మెలికలు నేర్చుకొనుట ద్వారా స్వయం ఉపాధితో పాటు అభివృద్ధిని సాధిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాతృశ్రీ ఫౌండేషన్ ఖమ్మం సభ్యులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులు పంపిణీ

**ఏన్కూరు, అక్టోబర్ 18(విజయం న్యూస్):** మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం వైరా ఎమ్మెల్యే రాములు నాయక్ ఇంటింటికి తిరిగి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. గార్లఒడ్డు, జన్నారం, జన్నారం ఎస్టీ కాలనీ, ఏన్కూరు తదితర గ్రామాల్లో ఈ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాములు



నాయక్ మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. తెలంగాణ రాష్ట్ర సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయ్ అన్నారు. ఈ కార్యక్రమాల్లో మండల పార్టీ అధ్యక్షుడు బానోతు సురేష్ నాయక్, సొసైటీ అధ్యక్షుడు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, రైతుబంధు మండల కన్వీనర్ మేడా ధర్మారావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భూక్య లాలు నాయక్, సర్పంచులు క్రాంతి బాలాజీ, చిర్రా రుక్మిణి, పద్మ, నరసింహారావు, ఉప సర్పంచ్ పటాన్ మజీద్ ఖాన్, మైసారావు, సత్యనారాయణ, చందులాల్, సీతారాములు, నాగయ్య, సైదులు, రమేష్, శ్రీను, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది
అతితక్కువ కాలంలో సంచలన కథనాలతో
నిఖార్సైన వార్తలతో ఏపార్టీకి, ప్రభుత్వాని కొమ్ముకాయకుడా
ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న
విజయం దిన పత్రికలో పనిచేసేందుకు
మండల, నియోజక వర్గ స్థాయిలో సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల
కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత,
ఓర్పు నేర్పు కలిగి, అవినీతి అక్రమాలకు దూరంగా ఉండాలి.
యాడ్స్ టార్గెట్ లేవు.. యాడ్స్ ఇచ్చేవారికి అత్యధిక కమీషన్.
అసక్తి గల వారు సంప్రదించగలరు.
hanumananjaiah@gmail.com
సీనియర్లకు ప్రాధాన్యత, కొత్తవారికి అవకాశం
ఖాళీల వివరాలు :
ఖమ్మం టౌన్, ఖమ్మం రూరల్, ఖమ్మం క్రైమ్,
ఖమ్మం వ్యవసాయం, క్రీడల విభాగం
నేలకొండపల్లి, రఘునాధపాలెం,
కొణిజర్ల, మధిర, చింతకాని,
బోనకల్, ముదిగొండ,
ఎర్రుపాలెం, సత్తుపల్లి, పెనుబల్లి,
వేంసూర్, వైరా, జూలూరుపాడు,
ఆర్సీఇన్‌చార్జ్‌లు: వైరా, పాలేరు, ఖమ్మం, మధిర.
సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565.

### నేలకొండపల్లి మండలంలో

# మహిళపై బీఆర్ఎస్ నేత దాడి

(మొదటి పేజీ తరువాయి)

దీంతో రెచ్చిపోయిన ఆ నాయకుడు ఆమె జుట్టుపట్టుకుని నేలకేసి రోడ్డుపై కొట్టడంతో ఆ మహిళ అక్కడిక్కడే స్పృహతప్పి పడిపోయింది.. తక్షణమే కుటుంబ సభ్యులు మొత్తుకుంటూ అక్కడికి వెళ్లిపోయి వారించే ప్రయత్నం చేయగా కుటుంబ సభ్యులపై దాడి చేశారు. కాగా కొద్ది సమయం తరువాత బాధిత మహిళ పుష్పావతిని ఖమ్మం ఆసుపత్రికి తీసుకెళ్లగా, చికిత్స పొందుతుంది. కుటుంబ సభ్యులు నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు మేరకు ఎస్ఐ స్రవంతి రెడ్డి దర్యాప్తు చేస్తున్నారు. ఈ విషయంపై ఎస్ఐ స్రవంతిని విజయం పత్రిక వివరణ మహిళ కుటుంబ సభ్యుల ఫిర్యాదు చేశారని, దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. అయితే ఈ సంఘటనపై పలువురు ప్రజాసంఘాల నాయకులు తీవ్రంగా మండిపడుతున్నారు. పాలేరు నియోజకవర్గంలోని అధికార పార్టీకి చెందిన నాయకులు రెచ్చిపోతున్నారని, ఇష్టానుసారంగా బెదిరింపులకు పాల్పడటం, అడ్డం వస్తే దాడులు చేయడం లాంటి సంఘటనలకు పాల్పడుతున్నరని, ఇలాంటి సంఘటనలపై పోలీసులు నిమ్మకుంటే భవిష్యత్ లో మరింత ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రజా సంఘాల నాయకులు మండిపడుతున్నారు.



vijayam_daily vijayam_telugu vijayam_news విజయం

# ఎస్ఆర్ఎస్పీ కాలువ కోర్టు సమస్యను పరిష్కరింపజేసిన తుమ్మల

- సంబంధిత రైతుతో మాట్లాడిన నేతలు
- పది గ్రామాలకు సాగునీరు వస్తాయి
- రైతుల కోసం శ్రమించిన మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ధన్యవాదాలు తెలిపిన స్థానిక యువత.

**(కూసుమంచి-విజయంన్యూస్):** ఎన్నో ఏళ్ల కల.. ఎన్నో రోజుల కోరిక.. నీళ్లు లేక బీటలు వారుతున్న పాలేరు నియోజకవర్గంను అభివృద్ధి పథంలో నడిపించిన తుమ్మల నాగేశ్వరరావు భక్తరామదాసు ప్రాజెక్టు ను రూపకల్పన చేసి లక్షలాది ఎకరాల భూమికి సాగునీటిని అందించారని బీఆర్ఎస్ పార్టీ నాయకులు జొన్నలగడ్డ రవికుమార్ అన్నారు. మాజీ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు కృషితో ఖమ్మం జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ భూసేకరణ అధికారులు, రెవిన్యూ శాఖ అధికారుల సహకారంతో భక్త రామదాసు ప్రాజెక్టు అనుసంధానించబడిన కాలువ గత కొన్ని సంవత్సరాలుగా కోర్టులో పెండింగ్లో ఉన్నటువంటి కేసును లోక్ అదాలత్ ద్వారా పరిష్కారం చేయించి సదరు రైతులకు సుమారుగా 11.5 ఎకరాల గానూ 1,71,84,375/- (ఒక కోటి 71 లక్షల ఎనభై నాలుగు వేల మూడు వందల డబ్బై ఐదు రూపాయలు) మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. దీని క్రింద కూసుమంచి. గట్టు సింగారం. గంగాబండతండా. జుజ్జులరావుపేట. బురన్ గుట్టతండా బోటిమీదతండా వాల్యతండా రావిచెట్టు తండా గురువాయిగూడెం సంధ్యాతండా గ్రామాలకు సుమారు 6 వేల ఎకరాలకు నీరందించే సౌకర్యం కల్పించబడింది. ముఖ్యమంత్రిని ఒప్పించి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిధులు శాంక్షన్ చేయించడంలో తుమ్మల నాగేశ్వరరావు కృషి ఎంతో ఉందని ఆయా గ్రామాల్లో రైతులు హర్షం వ్యక్తం చేశారు.



కూసుమంచి మండల టిఆర్ఎస్ పార్టీ నుండి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల మాజీ రైతు సమన్వయ సమితి కో-ఆర్డినేటర్ జొన్నలగడ్డ రవికుమార్, మాజీ ఎంపీపీ రామసహాయం వెంకటరెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ జూకూరి గోపాలరావు మాజీ మండల పార్టీ అధ్యక్షులు బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి, ముద్దిరెడ్డి కేశవరెడ్డి, మాజీ ఎంపీపీ యడవల్లి ముత్తయ్య, సదురు రైతు జర్పుల వెంకన్న కూరపాటి వేణు కొండా మంద వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# విష జ్వరాలకు చర్యలు చేపట్టాలి...

- చట్టాలకు లోబడి వలస ఆదివాసులకు పట్టాలి ఇవ్వాలి..
- సిపిఎం జిల్లా కార్యదర్శి.. అన్నవరపు కనకయ్య..

**మణుగూరు అక్టోబర్ 18 (విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా విష జ్వరాలు విజృంభిస్తున్నాయని డెంగ్యూ జ్వరాల సంఖ్య రోజురోజుకు పెరుగుతుందని విష జ్వరాల నివారణకు చర్యలు చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. స్థానిక శ్రామిక భవనంలో మంగళవారం నిర్వహించిన నియోజక వర్గస్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. జిల్లావ్యాప్తంగా డెంగ్యూ, మలేరియా, విష జ్వరాలు, రోజురోజుకు విజృంభిస్తున్నాయని అన్నారు.

అధిక వర్షాల కారణంగా పారిశుద్ధ్య పనులు సరిగ్గా నిర్వహించని కారణంగా పల్లెలు పట్టణాలు తేడా లేకుండా విష జ్వరాల బారినపడి ప్రజలు మరణిస్తున్నారని యుద్ధ ప్రాతిపదికన గ్రామాలలో జ్వరాల సర్వేల వైద్య శిబిరాలు తోపాటు బ్లీచింగ్ చల్లించాలని పాగింగ్ నిర్వహించాలని దోమలను అరికట్టాలని అన్నారు, మణుగూరు ప్రభుత్వ ఏరియా 100 పడకల ఆసుపత్రిలో డెంగ్యూ పరీక్షలు రక్త కణాల సంఖ్య పరీక్షలు నిర్వహించాలని అలాగే సాగులో ఉన్న పోడు భూములకు సర్వేలు




నిర్వహించాలని అటవీ హక్కులు చట్టాలకు లోబడి దరఖాస్తు చేసుకున్న ప్రతివారికి సర్వే నిర్వహించాలన్నారు.

దరఖాస్తు చేసుకునేందుకు మరో అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, 25 కు ముందు సాగులో ఉన్న వలస ఆదివాసులను చట్టానికి లోబడి సర్వే నిర్వహించి పోడు హక్కు పత్రాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గోడిశాల రాములు, టీవీ ఎం వి ప్రసాద్, ఉప్పు తల నరసింహారావు, తోట పద్మ, వైనాల నాగలక్ష్మి, మడి నరసింహారావు, పిట్టల నాగమణి, లెనిన్ బాబు, తదితరులు పాల్గొన్నారు.


# కేంద్ర ప్రభుత్వ పరిధిలోని పది లక్షల ఉద్యోగాలు వెంటనే విడుదల చేయాలి

- డీవైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్

**ఖమ్మం,అక్టోబర్ 18(విజయంన్యూస్):** డివైఎఫ్ఐ వన్ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో భారత ప్రజాతంత్ర యువజన సమైక్య(డివైఎఫ్ఐ) ఆల్ ఇండియా కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం త్రీ టౌన్ ప్రాంతంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు కేంద్ర ప్రభుత్వం వైఖరి పై నిరసన వ్యక్తపరిచి యువజన సమస్యలతో కూడిన వినతి పత్రం ని తహశీల్దార్ శైలజకి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్




మాట్లాడుతూ. మోడీ అలంబిస్తున్న ప్రజా, యువజన వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ, మోడీ యువతకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ తహశీల్దార్ శైలజ కి వినతి పత్రం ఇవ్వటం జరిగింది. ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని హామీ ఇచ్చిన మోడీ ఇంతవరకు ఒక్క నోటిఫికేషన్ కూడా వేయకపోవడం సిగ్గుచేటని కొత్త ఉద్యోగాలు ఇవ్వకుండా ఉన్న ఉద్యోగాలు కూడా ఊడబీగుతున్నాడని, ప్రభుత్వ రంగ సంస్థలను అత్యంత తక్కువ ధరలకు కార్పొరేట్ శక్తులకు అమ్మేస్తూ యువతలో ఉన్న చిన్న ఆశను కూడా చంపేస్తున్నాడని. డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ అన్నారు. మోడీ ఈ 8 ఏళ్ల పాలనలో యువతకు ఒరిగిందేమీ లేదని కావున యువతను సమీకరించి ఆందోళన పోరాటలు చేస్తామని హెచ్చరించారు,



నవంబర్ మూడో తారీఖున చలో ఢిల్లీ కార్యక్రమం జయప్రదం చేయాల్సిందిగా కూడా డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కూరపాటి శ్రీనివాస్, గిరి, రావులపాటి నాగరాజు, మురళి, వెంకటేశ్వర్లు, ముజీద్ రెహమాన్, ధనాలకోట రవికుమార్, మిగతా డివైఎఫ్ఐ యువజన నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది..

# దండెంపై బట్టలారేయపోయి విద్యాఘాతంతో మహిళ మృతి

**కూసుమంచి, అక్టోబర్ 18(విజయంన్యూస్):** దండంపై ఉతికిన బట్టలను అరేసేందుకు వెళ్లిన ఓ మహిళ విద్యాఘాతంతో అక్కడిక్కడే చనిపోయిన సంఘటన మంగళవారం ముత్యాలగూడెంలో చోటు చేసుకుంది. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం కూసుమంచి మండలం ముత్యాల గూడెం గ్రామానికి చెందిన పేరెల్లి లక్ష్మి (45) ఇంట్లో పనులు చేస్తూ, వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుంది. రోజు లాగే మంగళవారం బట్టలు ఉతికేసిన ఆమె దండంపై బట్టలు ఆరేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుధాఘాతంలో చని పోయింది. ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు బోరుమన్నారు. కూసుమంచి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని శవాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టి ప్రవీణ్

**ఖమ్మం, అక్టోబర 18(విజయంన్యూస్):** అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ అన్నారు ఖమ్మం నగరంలోని స్థానిక మంచికంటి భవన్లో జరిగిన ఖమ్మం నగర ముఖ్య కార్య కర్తల సమావేశంలో మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలు వేలకు వేలు ఫీజులు గడిస్తూ విద్యార్థులను తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి




చేస్తున్నారన్నారు ఏదైతే విద్యాసంస్థలు అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తామన్నారు. ఆ విద్యాసంస్థలపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర్ కార్యదర్శి తరుణ్ నాయకులు అన్వేష్, నాగరాజు, కోటేశ్వరరావు, వెంకటకృష్ణ, శభాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# శ్రీ శ్రీ విగ్రహాన్ని పరిశీలన చేసిన సీపీఎం పార్టీ బృందం..

**ఖమ్మం, అక్టోబర్ 18(విజయంన్యూస్):** వైరా రోడ్ నుండి నూతన కలెక్టరేట్ కార్యాలయం వద్దకు వరకు రోడ్ వెడల్పు పనులు నడుస్తున్న నేపథ్యంలో సీపీఎం పార్టీ జిల్లా బృందం శ్రీ శ్రీ సర్కిల్ వద్ద వున్న శ్రీ శ్రీ విగ్రహాన్ని పరిశీలన చేశారు.



ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఈ ప్రాంతాన్ని శ్రీ శ్రీ సర్కిల్ గా జిల్లా ప్రజలు పిలుస్తున్న నేపథ్యంలో ఈ ప్రాంతంలోనే వున్న శ్రీ శ్రీ విగ్రహాన్ని పెట్టాలని కోరారు. ఆనాడు ఖమ్మం నగరంలో వున్న పలువురు ప్రముఖులు, కళాకారులు, నగర ప్రజలు ఈ ప్రాంతంలోనే శ్రీ శ్రీ విగ్రహాన్ని పెట్టారని ఆయన గురు చేశారు.రోడ్ వెడల్పు చేయడానికి తాము సహకరిస్తామని, అదే సందర్భంలో ఎప్పటినుంచో ఈ సెంటర్ లోనే శ్రీ శ్రీ విగ్రహాన్ని కూడా ఈ ప్రాంతంలోనే వుండాలని అయన అధికారులను కోరారు. కార్యక్రమంలో ఆర్అండ్ బీ శాఖ ఈఈ శ్యామ్ ప్రసాద్, ఇతర అధికారులతో పాటు, ప్రముఖ రచయితలు క్రాంతి శ్రీనివాసరావు, ప్రసేన్, పార్టీ జిల్లా నాయకులు కళ్యాణం వెంకటేశ్వరరావు, వై విక్రమ్, మీరా సాహిబ్, ఉపేంద్రర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు విశ్వబ్రాహ్మణ అర్చక పురోహిత సంఘం సమావేశం



**మణుగూరు అక్టోబర్ 17 (విజయం న్యూస్):** మణుగూరు పీవీ కాలనీ ఓం శక్తి దుర్గాదేవి ఆలయంలో నేడు బుధవారం.. ఉదయం 9:00 గంటలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అర్చక పురోహిత సంఘం జిల్లా సమావేశం నిర్వహించినట్లు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లేపల్లి గోవర్ధన్ ఆచారి తెలిపారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అర్చక పురోహిత సంఘం గౌరవ సలహా దారులు బ్రహ్మశ్రీ దయానిధి అక్కినేని పెళ్లి వసంతాచార్యులు , గౌరవాధ్యక్షులు... బ్రహ్మశ్రీ ఆరిందుల యశ్వంత్ శర్మ . జిల్లా అధ్యక్షులు బ్రహ్మశ్రీ ఉద్దోజు రామాచారి, జిల్లా సహాయ కార్యదర్శి బ్రహ్మశ్రీ జిల్లోజు రామాచారి , కోశాధికారి బ్రహ్మశ్రీ బోయపల్లి రవికుమార్ ఆచార్యులు ఉప కోశాధికారి బ్రహ్మశ్రీ ఆనంతోజు సత్యనారాయణ హాజరు కానున్నట్లు తెలిపారు. మణుగూరు మండలవిశ్వబ్రాహ్మణ అర్చక పురోహిత సంఘ నాయకులు. బ్రహ్మశ్రీ తుమోజు శ్రీనివాసా చార్యులు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విశ్వబ్రాహ్మణ అర్చక పురోహితులు అందరూ పాల్గొని ఈ సమావేశం జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశానికి హాజరవుతున్న ముఖ్య అతిథులకు. మరియు ఆర్చక పురోహితులకు టి, మరియు, భోజనం, వసతి ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

**అశ్వాపురం, అక్టోబర్ 18, (విజయం న్యూస్):** మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్ ఆధ్వర్యంలో మండలంలోని మల్లెలమడుగు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నుంచి 20 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీ లో



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు సమక్షంలో మంగళవారం చేరారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నేతలు బిఆర్ఎస్ పార్టీలో చేరడం అభినందన నియమని అన్నారు, కష్టపడి పనిచేసే వారికి పార్టీలో సముచిత స్థానం లభిస్తుందని, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను, కార్యకర్తలు నేతలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు, దేశంలోనే ఎక్కడలేని విధంగా ప్రజా సంక్షేమ పథకాలు సీఎం కేసీఆర్ నేతృత్వంలోనే అమలవుతున్నాయని అన్నారు, సీఎం కేసీఆర్ బంగారు తెలంగాణకు బాటలు వేస్తున్నారని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం,సీనియర్ నాయకులు సుదిరెడ్డి గోపి రెడ్డి, చిలక వెంకటరమయ్య ,పిట్టా శ్రీను, కడారి శేఖర్, సతీష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## చెపపిల్లల పంపిణీ చేసిన ఎంపీపీ

**అశ్వాపురం, అక్టోబర్ 18 (విజయం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేసపెట్టిన సమీకృత మత్స్య అభివృద్ధి పథకం కింద 100 శాతం రాయితీపై మత్స్యశాఖ సంఘాలకు, గ్రామ పంచాయితీ చెరువులకు చెపపిల్లల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు, ఎంపీపీ ముత్తినేని సుజాత ముఖ్యఅతిథిగా పాల్గొని రవ్వ,బొచ్చ,బంగారుతీగ 3 రకాల చేప పిల్లలను సుమారు




1,26,250 పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సూదిరెడ్డి సులక్షణ,వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, మండల కో ఆప్షన్ సభ్యులు ఎస్.కె ఖదీర్, అమెర్ద సర్పంచ్ బండ్ల సీతమ్మ, నాయకులు సూదిరెడ్డి గోపిరెడ్డి, ఎస్.కె నయీమ్, యువజన నాయకులు పిట్టా శ్రీనివాసరావు,మత్స్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేశం చూపు కేసీఆర్ వైపే...

- కేసీఆర్ తో దేశ రాజకీయాల్లో పెను మార్పులు
- కేసీఆర్ నాయకత్వంలో ప్రజాస్వామ్య శక్తుల ఏకం
- ఎంపీ నామ చొరవతో 57 మందికి మంజూరైన రూ.21 లక్షల 64 వేల విలువైన సీఎం ఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో కూరాకుల, నల్లమల



**ఖమ్మం, అక్టోబర్ 18(విజయంన్యూస్):** యావత్ దేశం నేడు కేసీఆర్ వైపే చూస్తుందని ఖమ్మం జిల్లా డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ప్రత్యేక చొరవ, సహకారంతో ఖమ్మం కార్పొరేషన్, మధిర,



చింతకాని, బోనకల్, ముదిగొండ, కొణిజర్ల, వైరా తదితర మండలాలకు చెందిన 57 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ. 21.64 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంగళవారం ఖమ్మంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో కూరాకుల, నల్లమల చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా కూరాకుల నల్లమల మాట్లాడుతూ ఎంపీ నామ ప్రత్యేక చొరవ తీసుకుని పని చేయడం వల్ల పేదలకు పెద్ద ఎత్తున సీఎంఆర్ఎఫ్ సాయం అందుతుందన్నారు. ప్రతి వారం వందలాది మందికి సీఎంఆర్ఎఫ్ సాయం అందజేయడం అభినందనీయమని అన్నారు. ఎప్పుడు చూసినా ఎంపీ నామ క్యాంప్ ఆఫీస్ లో పండుగ వాతావరణమే ఉంటుందన్నారు. సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులతో క్యాంప్ ఆఫీస్ కళకళలాడుతూ ఉంటుందని పేర్కొన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధిని సాధించిందన్నారు. నేడు రాజకీయాలతీతంగా అభివృద్ధి ఫలాలు ప్రజలందరికీ అందుతున్నాయని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే ఇంతటి అభివృద్ధి సాధ్యమైందన్నారు. ఇంతటి అభివృద్ధికి కారణమైన సీఎం కేసీఆర్ ను రానున్న ఎన్నికల్లో మళ్ళీ గెలిపించుకుని, ఆయనకు అండగా ఉండాలన్నారు. సీఎం కేసీఆర్ వల్ల అతి తక్కువ సమయంలోనే తెలంగాణ అగ్రశ్రేణి రాష్ట్రంగా పురోగమిస్తుందన్నారు. నేడున్న పరిస్థితుల్లో తెలంగాణ మాడల్ దేశానికి కావాలన్నారు. ఆర్థిక సంక్షోభంలో ఉన్న దేశాన్ని కాపాడాలంటే కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ పార్టీని మరింతగా బలోపేతం చేయాలన్నారు. ఏ దేశంలో అమలు కాని సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలు జరుగుతున్నాయని అన్నారు. దేశంలో ఏర్పడిన రాజకీయ శూన్యత తొలగించి, ప్రజాస్వామ్య శక్తులన్నింటిని ఏకం చేస్తున్న కేసీఆర్‌కు మనమంతా అండగా నిలవాలన్నారు. కేసీఆర్ అమలు చేస్తున్న ఉచిత పథకాల రద్దుకు కుట్రలు చేస్తున్నారని, వీటిని ప్రజలు తిప్పికొట్టాలని నల్లమల అన్నారు. టెలికాం సలహా మండలి సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముదిగొండ, చింతకాని మండలాల ఎంపీపీలు సామినేని హరిప్రసాద్, పూర్ణయ్య, చింతకాని, బోనకల్, వైరా, కొణిజర్ల మండలాల పార్టీ అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య, చేబ్రోలు మల్లిఖార్జునరావు. బాణాల వెంకటేశ్వర్లు, చిరంజీవి. రైతు బంధు సమితి ముదిగొండ, బోనకల్ మండలాల కన్వీనర్లు పోట్ల వెంకట ప్రసాద్, వేమూరి ప్రసాద్, జిల్లా రైతు బంధు సభ్యులు మంకెన రమేశ్, నాయకులు పోట్ల శ్రీమ, తన్నీరు రవికుమార్, వంకాయలపాటి లక్ష్మయ్య, నూతలపాటి వెంకటేశ్వరరావు, టీఆర్ఎస్వీ నాయకులు కాసాని నాగేశ్వరరావు, గడ్డం వెంకటేశ్వర్లు, దిశ కమిటీ సభ్యులు చింతల చెర్వు లక్ష్మి, సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్, పచ్చా సీతారామయ్య, ధనియాకుల చిన్న వీరస్వామి, కిన్నెర పాపారావు, బంధం నాగేశ్వరరావు, వాకదాని కోటి, వీరబాబు, కనకమేడల సత్యనారాయణ, నామ సేవా సమితి సభ్యులు చీకటి రాంబాబు, రేగళ్ల కృష్ణప్రసాద్, పార్టీ మధిర నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్చార్జి తన్నీరు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## పోడుభూమి సర్వేలో పాల్గొన్న బూర్గంపాడు మార్కెట్ కమిటీ చైర్మన్

**బూర్గంపహాడ్, అక్టోబర్ 18(విజయం న్యూస్):** మంగళవారం అశ్వాపురం మండలం మామిళ్ల గ్రామపంచాయతీలో జరుగుతున్న పోడు భూమి సర్వేలో పాల్గొన్న బూర్గంపాడు మార్కెట్ కమిటీ చైర్మన్ పోడు భూముల వద్దకు వెళ్లి సర్వేను పరిశీలించి ఆమె మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో చేయని సాహస పేతమైన నిర్ణయాన్ని తీసుకొని ముఖ్య మంత్రి సీఎం కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు పోడు సాగు దారులకు పట్టాలు పంపిణీ చేసే కార్యక్రమం శ్రీకారం చుట్టటం ఈ రాష్ట్ర ప్రజలు అదృష్టంగా భావిస్తూతున్నారు. అని ఆమె మాట్లాడుతూ పినపాకనియోజకవర్గం శాసన సభ్యులు రేగన్న కృషి వల్లనే ఈ పోడు సాగుదారులకు పట్టాలు పంపిణీ జరగడం కారణం ఉందని ఆమె చెప్పారు ప్రతి ఒక్క రైతుకి అక్కుపత్రం కలుగుతుంది ఎవరు ఆధర్యపడవద్దని మన రేగన్న చెప్పినారు అని ఆమె అన్నారు నియోజకవర్గానికి మొత్తానికి పోడు సర్వే చేసి ప్రతి రైతుకి పట్టా అందించాలని వారి లక్ష్యం కాబట్టి మన రేగన్నా ప్రతి పోడు రైతు సమస్య ముఖ్యమంత్రి కేసీఆర్ దగ్గరికి ఎన్నోసార్లు తీసుకువెళ్లడం జరిగింది కాబట్టి మంగళవారం మన రాష్ట్రం మొత్తానికి పోడు సర్వే ఏర్పాటు చేయడం జరుగుతుంది పోడు భూమికి పరిష్కారం చూపిన మన రేగన్న కృషి ఫలితం మే ఈరోజు రైతు బీమా రైతుబంధు రైతులకు అందుతుందని ఆమె అన్నారు కాబట్టి ప్రతి ఒక్క రైతు తరపున



బూర్గంపాడు మార్కెట్ చైర్మన్‌గా ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు రేగన్నకి కృతజ్ఞతలు తెలుపుతూ మంగళవారం పోడు సర్వేలో పాల్గొని క్షయిమ్ పత్రాలు అందించారు.ఈ కార్యక్రమంలో తుమ్మలచెరువు ఎంపీటీసీ పూజిత,ఎఫ్.ఆర్.సి చైర్మన్ బుర్ర శీను,సోయం శ్రీను, కురుసం నరసింహస్వామి,బీట్ ఆఫీసర్ ఎఫ్ఆర్సి కమిటీ నెంబర్స్ పంచాయతీ సెక్రెటరీ పాల్గొన్నారు.

## గొర్రెల పెంపకందారు సంఘం అధ్యక్షుడిగా పల్లెబోయిన

**ఏన్కూరు, అక్టోబర్ 18(విజయం న్యూస్):** మండల పరిధిలోని టిఎల్ పేట గ్రామంలో గోపాలకృష్ణ గొర్రెల పెంపకందారుల సంఘం అధ్యక్షుడిగా పల్లెబోయిన నాగేశ్వరరావు ఎన్నికయ్యారు. మంగళవారం ఆ గ్రామంలో సంఘం ఎన్నికలు జరిగాయి. కార్యదర్శిగా రాచబంటి పురుషోత్తం, సభ్యులుగా చెవుల వాణిశ్రీ, మెట్టల రమేష్, కాట్రాల నాగయ్య, ఇమ్మడి వెంకటేశ్వర్లు, కంపసాటి ఈశ్వరమ్మ ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా అసిస్టెంట్ రిజిస్ట్రార్ సందీప్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో వాకధాని లాలయ్య, ఇమ్మడి సతీష్, శీలం మురళి, అల్లాడి నాగేశ్వరరావు, పల్లెబోయిన చిన్న నరసింహారావు, ఇమ్మడి నరసింహారావు, ఇమ్మడి రామయ్య, నల్లగొర్ల గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

